# ఒకరికి ఒకరు ★

రచన :
శ్రీ పి. మాణిక్యం.

మంచంమ్మీద వెల్లకిలా పడుకొని, దీర్ఘంగా ఆలోచిస్తోన్నాడు సత్యం. అది—అతని గురించి కాని, భార్య రమ గురించి కాని ఏ మాత్రం కాదు. పోనీ వ్యాపారంలో లక్షల నష్టం వచ్చినందుకా? అంటే అదీ కాదు!

జీవితం, ప్రపంచం అంటే ఏమిటో తెలియని గారాబాల కూతురు—ఏకైక—పుత్రిక—ఇరవై ఏళ్ళ రాజ్యలక్ష్మి పెళ్ళిని గురించే, అతని ఆలోచనంతాను!

వరకట్న పిశాచం—విలయతాండవం చేస్తోన్న నేటి సమాజంలో, ఎలా కూతురి పెళ్ళి జరుగుతుంది? ఎలా చెయ్యగలిగేది? కనీసం పెళ్ళి ఖర్చులకి కూడా పైసా లేని దుస్థితికి వచ్చాడు సత్యం.

ఈ రోజుల్లో—కట్నం తీసుకోకూడదంటూ, గంటల తరబడి వుపన్యాసాలిచ్చే నేటి యువత—ఏమీ ఆచరణ, ఆదరణ చూపలేకపోతుంది. భవిష్యత్‌ను తలచుకొంటుంటే, సత్యం గుండె ఆవేదనతో మండిపోతుంది. స్థిమితం కుదరని—లేని—చిత్తంతో తిరుగుతున్నాడు పాపం!

ఏ విధంగానైనా, కుమార్తె వివాహం ఈ సంవత్సరం జరిపించెయ్యాలన్న దృఢసంకల్పం సత్యంలో బలీయంగా వుంది. కాని—ఎలా? ఎలా? ఎలా? అన్నీ ప్రశ్నలే! ప్రతిదీ ఒక సమస్యే అయి కూర్చొంది అతని పాలిట!

ఒక్కసారి మంచంమీదే ప్రక్కకి ఒత్తిగిలి నిద్రకోసం ప్రయత్నించాడు సత్యం. కాని—తలనిండా ఆలోచనలు అన్నీ కలిసికట్టుగా, అతన్ని ఆ ప్రయత్నంనుంచి విరమింపజేశాయి.

ఉన్నట్లుండి గతంలోకి—పరుగులు తీసింది—సత్యం మనసు.

* * *

లక్షలు ఖరీదు చేసే ఆ బంగళా, నిత్య నవయవ్వన వసంత శోభతో—బంధు, మిత్రులతో కళకళలాడుతూ—క్రొత్తరంగులీనుతూ—విచారం, బాధ అంటే ఏమిటో తెలియకుండా వుండేది.

ఏ పూట ఎంతమంది, అటు బంధువులు—యిటు మిత్రులు అతని యింట్లో విందారగించే వారో అతనికే తెలిసేది కాదు. పైగా, ఎంత డబ్బు ఎక్కడ వుండేదో అన్న విషయం కూడా నిజంగా సత్యంకి తెలియదు.

పేరుకు తగ్గ మనిషి. పొరపాటున కూడా అసత్య వాక్కు, అతనికి చేరువయ్యేది కాదనే చెప్పాలి.

ఒక రోజు—

మధ్యాహ్నం భోజనాల తరువాత—ఏవో వ్యవహార పత్రాలు చూస్తో—హాల్లో కూర్చొన్నాడు సత్యం.

'బాబూ! సత్యం!' అన్న పిలుపుతో, అటువేపు దృష్టిని మరల్చాడు సత్యం.

'ఓ! మామయ్యా!' అన్నాడు అలాగే సత్యం

అతను సత్యం ఎదురుగావున్న సోఫాలో కూర్చొంటూ 'అమ్మాయికి పెళ్ళి కుదిరింది బాబూ! అందుకని......' కొంచెం నసిగాడతను.

'పిలవటాని కొచ్చావన్నమాట! భలేవాడివే మామయ్యా! కార్డుముక్క పడేస్తే, నేనే స్వయంగా వచ్చేవాడిని గదా!' గమ్మత్తుగా నవ్వుతూ అన్నాడు సత్యం.

'అదేం కాదు బాబూ! నువ్వు...నువ్వు...!'

'అరె! బెక్కుతూ మాటాడుతున్నావే? విషయం సూటిగా చెప్పు మామయ్యా!' అని నిలదీసి అడిగిన సత్యం మాటలకు, అతను తప్పదన్నట్లు విషయంలోకి దారిని మళ్ళించాడు సాఫీగా.

'కాళ్ళు అరిగేలా తిరిగి—తిరిగి ఇన్నేళ్ళకు మంచి సంబంధం కుదిరింది అమ్మాయికి. మరి—కట్నం పదివేల రూపాయలు అని, మగ పెళ్ళివారు మొండికేసి కూర్చున్నారు' అని క్షణం ఆగి—మళ్ళా ప్రారంభించాడతను.

'ఆడపిల్ల ఎదిగి ఇంట్లో వున్నంతకాలం—తండ్రుల గుండెలు ఎంత తల్లడిల్లిపోతాయో, ఒక తండ్రిగా స్వానుభవంతో నేర్చుకొన్నాను, తెలుసుకొన్నాను. ఏది ఏమైనా, ఈ పెళ్ళి జరిపించాలనే ఆశతో వున్నాను బాబూ!' అన్న అతని గొంతు గాద్గదికమైపోయింది. కళ్ళనుండి టపటపమని రెండు కన్నీటి బిందువులు కూడా

రాలాయి క్రిందికి. అతని ఆవేదన-సత్యం హృదయాన్ని కదిలించివేసింది.

పావుగంట వారిద్దరి మధ్యా నిశ్శబ్దం రాజ్యమేలింది.

సత్యం చిరునవ్వుతో యిలా అన్నాడు.

'నీ అవస్థ అర్థమైంది మామయ్యా! వ్యవస్థల్ని మనం ఒక్కుదుటున తుంచలేం. సరే! నీ కూతురు పెళ్ళి దగ్గరుండి జరిపించే బాధ్యత నాది నా స్వంత కూతురి పెళ్ళిలా ఘనంగా చేస్తాను.'

ఆ మాటలకు అతని ఆనందం యింతా అంతా కాదు కృతజ్ఞతా పూర్వకంగా సత్యంను చూస్తో—

'బాబూ! సత్యం!' అంటూ ఒక్కుదుటున సత్యంని కావలించుకొన్నంత పన్చేశాడతను.

మరో పావుగంట అనంతరం అతను నిష్క్రమించాడు. తరువాత భార్య రమ వచ్చింది.

'ఏమండీ! మా చెల్లి సరళ వచ్చిందని' మున్సిపాలిటీ సైరన్‌లా బొంగురుగా అరుస్తూ

'మంచిది.' అన్నాడు గంభీరంగా సత్యం.

'మా మరిదిగారు ఆఫీసు పనిమీద కలకత్తా వెళ్ళారట. ఈ వారం యిక్కడ గడుపుదామని వచ్చింది.' అన్నది రమ.

'వెరీ గుడ్!'

'అంటే చాలదండీ!' దానికి పట్టుచీరలంటే చాలా యిష్టం. ఇంకా ఏమిటబ్బా! ఆఁ! జ్ఞాపకం వచ్చింది! ఒంటిపేట బంగారం గొలుసు కూడా చేయించాలండీ!' అంటూ చాలా యిండెంట్లు జారీ చేసిందామె.

విస్మయంతో భార్య మొహంకేసి చూశాడు సత్యం.

'అలా చూస్తారేం?! ప్రశ్నించింది రమ.

'రమా! డబ్బు విలువ నీకు తెలుసా? ఇంతకీ మనం చేస్తున్నది వ్యాపారమనుకుంటున్నావా? లేక దొంగనోట్ల ముద్రణా? నీ వుద్దేశ్యం నాకేమీ అర్థంకావటం లేదు' అన్నాడు మామూలుగా సత్యం.

భర్త మాటలకి శిరమెత్తిన త్రాచులా లేచింది రమ.

'అవున్లెండి! మీ వాళ్ళకయితే, ఎంత ఎన్నిసార్లు తగలెట్టినా ఫర్వాలేదు! మొన్న మీ చెల్లెలుగారు వచ్చినప్పుడు ఆమెకూ_ఆమెగారి సంతానానికీ ఎంత ఖర్చు చేశారో నాకు తెలియదా? తీరా నా చెల్లెలి దగ్గరకొచ్చేసరికే కష్టంగా వుంటుంది లెండి!'


అంతా మౌనంగా వింటున్నాడు సత్యం.

క్షణం ఆగి__మళ్ళా అందుకుంది రమ.

'చివరిసారిగా చెప్తోన్నా! మీ దానధర్మాలు కాని వాళ్ళకు చేసి_ఆఖరికి మమ్మల్ని గంగలో ముంచేస్తారా?'

సత్యం ఆమె మాటలకు, శాంత స్వరంతో బదులిచ్చాడు.

చూడు రమా! నా చెల్లెలు నాకెంత ముఖ్యమో_నీ చెల్లెలు నీకూ అంతే! కాదనను! పోతే_నా చెల్లెలు రుక్మిణి కొడుకు రాంబాబు మనకు కాబోయే అల్లుడు

వేదమునివారి అపూర్వ తయారింపులు!!

- ఆర్ట్‌సిల్క్ జముఖానాలు,
- కాటన్ కార్పెట్లు,
- బెడ్ షీట్లు,

మేము షైరఖాలను అతి నవీన యంత్రసాధనములో చిరకాలముగా తయారిస్తున్నాము. ఏజెంట్లుకు మంచి కమిషన్ ఇవ్వబడును. ఏజెన్సీ వివరాలకు రాయండి.

కేంప్ కాట్, కార్పెట్లు, ఛేర్ కాంప్ కార్పెట్లు మా ప్రత్యేకత.

PHONE : 644

VEDAMANI TEXTILES P. B. No. 511 BHAVANI - 638 301.

ముచ్చట్లు జరిపించటం తప్పా?'

'అవన్నీ నాకనవసరం! నా మాటను నిలుపుతారా? లేదా? నిలదీసి ప్రశ్నించింది రమ.

రెండు క్షణాలు ఆలోచించి —

'ఇంద!' అంటూ అయిదు వేల రూపాయల బ్యాంకు చెక్కును భార్య కందించాడు సత్యం.

అంతే! రమ ఆనందానికి అవధులు లేవు.

'మీరెంత మంచివారు!' అన్నది గోముగా, భర్త యిచ్చిన చెక్కును అందుకొంటూ రమ.

'సరే! వెళ్ళి పని చూడు!' అన్నాడు సత్యం.

క్రొత్త రంగుల లోకంలో, తళతళలాడే వదనంతో అక్కడ్నుంచి కదిలింది రమ.

కాసేపు నిద్రపోదామని లేచాడు సత్యం.

'అన్నయ్యా!' అంటూ ఎదురు గుమ్మంలో వున్న రుక్మిణిని చూచి—కించిత్తు చకితుడై—

'ఇదేనా రావడం? అందరూ క్షేమమే కదా!' అంటూ కుశల ప్రస్నలు వేశాడు.

పెట్టె, బేడాతో హాల్లోకి వచ్చి—బరువుగా శ్వాస వదులుతూ—

'అవునన్నయ్యా! ఒక్కరోజు కూడా నిన్ను చూడక పోతే—నా మనసు ఎంత బాధపడిపోతుందో నాకే తెలియదు. నాల్రోజులుందామని వచ్చా!' అన్నది రుక్మిణి.

సత్యం నవ్వుతూ—

'వెళ్ళి ప్రయాణబడలిక తీర్చుకో!' అన్నాడు సత్యం.

రుక్మిణి, సత్యం ఎవరి త్రోవ వారు పట్టారు.

రాత్రి భోజనాల సమయంలో తన కొడుక్కి సత్యం కూతుర్ని నిమ్మని అడిగింది రుక్మిణి హుషారుగా అందరూ అంగీకరించారు. పేరాశాపూరితురాలైన రుక్మిణికి మహా సంబరంగా వుంది. లక్షలక్షలు సత్యంనుంచి గుంజవచ్చని ఆమె ఆశ! డబ్బుకు యిచ్చిన విలువ, ఆమె మరేవిషయానికీ యివ్వలేదు. ఆమె బలహీనత అది!

తీపిచుట్టూ చేరిన చీమల్లా అందరూ సత్యం ఆస్తితో హాయిగా కాలక్షేపం చేస్తున్నారు. ఎవరికి దొరికినది వారు వెనకేసుకొంటున్నారు కూడా! అందరూ ఒకటే నన్న సమభావంతో వున్న సత్యంకి అవేం తెలియవు.

రెండురోజులు గడిచిన తరువాత—చిన్ననాటి స్నేహితుడు స్వామి చెల్లెలు పెళ్ళికి వెళ్ళారు సత్యం రమ. సమయానికి కట్నం యిస్తానని స్వామి మగ పెళ్ళివారికి హామీ యిచ్చాడు. అనుకోని విధంగా పరిస్థితి మారింది. కట్నం యిస్తేగాని తాళి కట్టనని మొండిచేసాడు వరుడు. ఆ సమయంలో సత్యం మిత్రుడ్ని ఆదుకొని స్నేహానికి ప్రతిరూపమయ్యాడు.

వధువు కృతజ్ఞతా సూచకంగా సత్యంను మనసులోనే అభినందించింది.

ఆ మరుసటి రోజు వారు యింటికి చేరుకొన్నారా దంపతులు. వస్తూనే భర్తపై విరుచుకు పడింది రమ.

'మీ యిష్టం వచ్చినట్లు అందరికీ సహాయాలు చేస్తే చివరికి మన గతి ఏమౌతుందో ఆలోచించారా?'

భార్య అలా అంటుందని సత్యంకి తెలుసు.

'రమా ఆపదలో ఆదుకోవటం వారివారి బాధ్యత!' ముభావంగా సమాధానం యిచ్చి—సోఫాలో కూలబడ్డాడు సత్యం.




మా ప్రత్యేక తయారింపులు

* లాన్-ఫాన్ ఈజిప్ట్, * భోలే-ఫైన్,
* స్నోవైట్-ఇజిప్షియన్, * బ్లూబెల్-సూపర్ ఫైన్,
* జెస్మిన్-ఫైన్, * మెర్లిన్-ఫైన్.

**Chikka Knitting Mills - Tirupur - 638 603.**

# రూ. 12/- కు ఒక రిస్టువాచి

5 సంవత్సరములు గ్యారంటీ గల 15 జూవెల్స్ చైన్ సిస్టం రిస్ట్‌వాచి రూ. 12/- కు మీకు దొరుకును.

తపాలు ఖర్చు రూ. 8/- అదనము.

## Kadam Trading Co. (t)

**Katrisarai, (Gaya).**


కాలచక్రం గిరగిరా రెండు వసంతాల్లో తిప్పేసింది. భాగస్తుల మోసాలు, బంధువుల అవకాశవాదంతో పూర్తిగా దివాలా తీశాడు. ఇప్పటి సత్యంను ఎవరూ చూడరు. ప్రస్తుతం అతనెలా ఎక్కడ వున్నదీ ఎవరికీ అక్కరలేదు. తన కొడుక్కి సత్యం కూతురు నిమ్మని కాళ్ళరిగేలా కుక్కలా తిరిగిన ఆనాటి రుక్మిణి ఈనాడు అన్నయ్య సత్యంను పూర్తిగా మర్చిపొయ్యింది.

రాజ్యలక్ష్మి వట్టి అమాయకురాలు! ఆమె కళ్ళల్లో ఏదో తీరని వ్యథ! గుండెల్లో ఆరని జ్వాల ఆమెను పూర్తిగా నీరసింప చేసాయి.

రమ—ఒట్టి పిచ్చిది!

ఎప్పుడు నిద్రపట్టిందో సత్యంకి తెలియదు.

తెల్లవారి పది గంటలయింది. హఠాత్తుగా మిత్రుడు స్వామి రాక సంభ్రమాశ్చర్యాల్లో ముంచింది సత్యంను. కనీసం కాఫీకూడా యివ్వలేని స్థితిలో వున్నాడు పాపం సత్యం. అభిమానధనుడైన ఆయన అప్పుగానైనా ఏదీ ఎవర్నీ అడగడు. మాసిన గడ్డం, పీక్కుపోయిన కళ్ళు, చినిగిన బనియను, పంచెతో వున్న సత్యంను చూచి బావురుమన్నాడు పసిపిల్లలా స్వామి.

గంట యిట్టే గడిచింది.

'ఒరేయ్ సత్యం! నువ్వో సహాయం చెయ్యాల్రా!' అన్నాడు స్వామి.

'నేనా! నీకు నవ్వులాటగా వుందా?' తలను క్రిందికి వాల్చేసి అన్న సత్యం బాధను గమనించలేకపోలేదు స్వామి.



'అవున్రా!'

'కలకాలానికైనా వద్దుండాలి!' పొడిగా అన్నది సత్యం కంఠం.

'రాజ్యలక్ష్మి నా యింటి కోడలు కావాలి! ఆ సహాయం నువ్వు చేస్తావనే ఆశతోనే వచ్చా!' వచ్చిన విషయం చెప్పేశాడు స్వామి.

తృళ్ళిపడి చూశాడు మిత్రునివైపు సత్యం.

'స్వామి కళ్ళలో స్నేహతుల్యంగా కన్నీళ్ళు వూరుతున్నాయి. సత్యంకి గొంతు పెగల్లేదు. రమ రాజ్యలక్ష్మిలు నమ్మలేనట్లు చూస్తున్నారు.

ఆకాశంలో చల్లని మబ్బులు ఆవరించి చిన్న చిన్న తుంపరులు వర్షిస్తుంటే సత్యం కళ్ళు ఆనందంతో చెమరించి, వున్నపళంగా మిత్రుణ్ణి కావలించుకొని గుండెలు అవిసేలా రోదించాడు. బరువు దిగేవరకూ యింకా-యింకా రోదిస్తున్నాడు సత్యం.

జీవితం చిత్రమైనది. ఎందుకంటారా? మంచితనంకు మారుపేరు స్నేహం! ఆ రెండూ 'ఒకరికి ఒకరు'గా ఎప్పుడూ ఆదుకొంటాయ్!

సత్యం మంచితనమే—స్వామికి స్నేహ రూపంగా 'ఒకరికి ఒకరుగా' నిలిచిపొయ్యింది.

తియ్యని అనుభవాలు—ఒక్కసారే ఆవరించిన వసంత ఋతువురా—ఆ వాతావరణం అంతా ప్రశాంతతతో నిండిపోయింది.


# తెల్ల కేశములు

హేర్ డై నుంచి కాకుండ, మా సెంటెడ్ ఆయుర్వేద "పుష్పమాలా" హేర్ ఆయిల్ నుంచి మీ తెల్లకేశములను కాపాడుకొనండి. బ్రైన్ పని ఎక్కువగా వున్నవారికి ఇది చాలా అవుసరం ఒక బుడ్డి రూ. 17/- మూడు బుడ్డీలకు రూ. 80/-తపాలు చార్జి అదనము.

## Mysore Chikitsalaya (o)

**(P.O.) Katrisarai (Gaya)**